ప్రత్యూష

స్వరూప్ సిన్హా

'నేనెందుకిలా చేసాను?' అని పదేపదే అనుకున్నాను. ప్రదీప్ వెళ్లిపోయిన చాలా సేపటి వరకూ అలా కూచునే ఉండిపోయాను. అడపా దడపా లేచి కాస్త ఏదయినా పని కల్పించుకుందామని ప్రయత్నించాను.

కాసేపు స్టౌ వెలిగించి ఆర్పేయడం, చేతికందిన పుస్తకాల పేజీలు అనాలోచితంగా తిరగెయ్యడం, రేడియో ఆన్ చేసి వెంటనే ఆఫ్ చెయ్యడం లాటి అర్థం లేని పనులు చేస్తూ చాలా సేపు గడిపాను. నా వైఖరి నాకే వింతగా తోచింది. మరి కాస్సేపు గడిచాక కాసిని మంచినీళ్లు తాగి కూచుంటే అలసట తీరినట్టనిపించింది. తల వెనక్కు వార్చి కళ్లు మూసుకుని, స్థిమితంగా ఆలోచించడానికి ప్రయత్నించసాగేను. గంట క్రితం ప్రదీప్‌కూ నాకూ జరిగిన సంభాషణ నా మస్తిష్కంలో మెదలసాగింది-

"మమ్మీ, నీతో ఓ విషయం మాట్లాడాలి"

"ఏమిటి బాబూ?"

"టీ", కలుపుతూ ప్రదీప్ వేపు చూసాను. సాలోచనగా ఎటో చూస్తూ కాసేపు మౌనంగా ఉన్నాడు. వాడు చెప్పబోయే విషయమేమిటో నేను ముందుగానే ఊహించాను. వినడానికి సిద్ధంగానే ఉన్నాను.

"నాకుద్యోగం దొరికి దాదాపు సంవత్సరం కావస్తూంది. ప్రతిమకు పెళ్లి చేసెయ్యాలని వాళ్లింట్లో తొందరపడుతున్నారు. మనం ముందుగా అనుకున్న సంబంధమే కాబట్టి ప్రత్యేకించి వివరాలు నేన్నీకు చెప్పక్కర్లేదు" వాక్యం పూర్తి చేసి ఒక్క మారు నా ముఖంలోకి చూసి మళ్లీ తలదించుకున్నాడు.

"అయితే ప్రతిమ విషయంలో నీ నిర్ణయం మారదా బాబూ?" టీ కప్పందిస్తూ వాడి ముఖ కవళికల్ని చదవడానికి ప్రయత్నిస్తున్నాను.

"అన్నీ తెలిసిన దానివి, నువు కూడా అలా అడుగుతావేమిటి మమ్మీ? మొన్నటి వరకూ ప్రతిమని మనింట్లోని వ్యక్తిలా గౌరవించి ప్రేమించావు. ఇంతలో నీ వైఖరిలో ఈ మార్పేమిటి మమ్మీ?" ప్రదీప్ గొంతు వణకడం స్పష్టంగా వినిపిస్తూంది.

"నాలో ఈ మార్పెందుకొచ్చిందో నీకు తెలీదా బాబూ?" గుచ్చి గుచ్చి వాడి కళ్లల్లోకి చూసాను. పలుచటి నీటిపొర వాడి కళ్లను కప్పేయసాగింది.

"మమ్మీ, ప్లీజ్ మమ్మీ! ఆ సంగతి నాకు మళ్లీమళ్లీ గుర్తు చేయకు...." వాడి గొంతు గద్గదమైంది. బాధగా చేతితో కణతలు పట్టుకున్నాడు. కళ్లు నెమ్మదిగా అరుణిమను దాల్చసాగేయి. నాకనిపించింది, ఆ అర్ధరాత్రి ప్రతిమ కళ్లు కూడా యిలాగే ఎర్రబడుంటాయని?

ఆ అమ్మాయి ఒంట్లోని రక్తమంతా కళ్లల్లోకి చిమ్మి ఉంటుంది. స్నేహితురాలి పెళ్లికి వెళ్తున్న ప్రతిమను ఆ దుండగులు బలవంతంగా నిర్జన ప్రదేశంలోకి ఎత్తుకెళ్లి, ఆ అందాల బొమ్మ జీవితాన్ని నిర్దాక్షిణ్యంగా నేలకేసిబద్దలు కొట్టినప్పుడు, ప్రతిమ ఒంట్లోని అణువణువూ ఆక్రోశించి ఉంటుంది. మానం-ప్రాణం రక్షణ కోసం గొంతు చించుకుని అరిచి ఉంటాయి. ఆ అమ్మాయి, ఆ క్షణాల్లో పడ్డ వేదన తలచుకుంటే నాకు ప్రదీప్ పడే ఆవేదన అంత ఎక్కువగా ఏమీ అనిపించలేదు.

"సరే బాబూ! నా అంతట నేను గతించిన సంఘటన నీకు గుర్తు చేసి మరింత బాధ పెట్టను. కానీ, రేపు నువ్వు ప్రతిమను పెళ్లాడినా గతాన్ని అంత తేలిగ్గా మర్చిపోగలవా? ఒక వేళ నువ్వు మరచిపోవాలనుకున్నా ఈ సమాజం నిన్ను మర్చిపోనిస్తుందా? అంతవరకెందుకూ, ఇంత కాలమైనా ప్రతిమ అసలీ విషయాన్ని మరచిపోగలిగిందా?"

"మమ్మీ, నేనెవరి గురించి ఆలోచించదల్చుకోలేదు. ఒక్క ప్రతిమను గురించి తప్ప? ప్రతిమను నేను అప్పుడూ, ఇప్పుడూ ఒకేలా ప్రేమిస్తున్నాను. ఆ సంఘటన జరిగాక, ఆత్మహత్య చేసుకోబోయి విఫలురాలైన ప్రతిమ నాకేసి చూసిన ఆ బేల చూపులు నన్ను అనుక్షణం వెంటాడుతున్నాయి. "ఇక నా ముఖం నువ్వు చూడవు కదూ, ప్రదీప్ నేనింకా ఎందుకు బ్రతకాలి?"అంటూ నా ఒళ్లో తల దాచుకుని వెక్కి వెక్కి యేడిచిన నా ప్రతిమ ఏం తప్పు చేసింది మమ్మీ? ఇంటా బయటా ఆ అమ్మాయిని ఎందుకలా చిత్రవధ చేస్తున్నారు? ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టు నిర్జీవపు చూపుల్తో గత్యంతరం లేక బ్రతుకుతున్నట్టు బ్రతికే నా ప్రతిమ మళ్లీ మునుపటి ప్రతిమ కావాలి! జీవితం పట్ల ఆమెలో కొత్త ఆశలు చిగురించాలి. నేను ప్రతిమ కోసం ఈ తుచ్ఛసమాజాన్ని లెక్క చెయ్యదల్చుకోలేదు. ప్రతిమ నా మీదే ఆశలు పెట్టుకుంది మమ్మీ. తనకిప్పుడు నేను తప్ప మరెవరున్నారు గనుక! అయ్ లవ్ హర్, షీ ఈజ్ స్టిల్ ఏన్ ఏంజెల్ మమ్మీ" ఆవేశంగా చెప్తున్న కొడుకును చూస్తే నాలో కించిత్ గర్వం కలిగింది!

"కానీ ఆవేశంలో పలికే మాటలు ఆచరణలో చాలా కష్టం ప్రదీప్! నువ్వు ఇంకా చిన్నవాడివి. అనుభవం లేనివాడివి కాబట్టి అలా అంటున్నావు. రేపు పెళ్లయ్యాక మీ యిద్దరి మధ్యనే కలతలు రావని ఏమిటి నమ్మకం? నా మాట విను. ఈ పెళ్లి జరగకపోవడమే మీ యిద్దరికీ శ్రేయస్కరం" నా గొంతు ఖచ్చితంగా ధ్వనించింది.

చిన్న సీటు

ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి కూడా అయిన శ్రీ వి.పి.సింగ్‌కు సమస్యలెదురవుతున్నాయట.

ఢిల్లీలోని దక్షిణ బ్లాకులో వున్న రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని రక్షణ మంత్రి కుర్చీలో కూర్చునేప్పుడేట ఈ సమస్యలు. రక్షణ మంత్రి కుర్చీలో కూర్చోవటం ప్రధాన మంత్రికి తగదని అభిప్రాయపడుతున్నారట అధికారులు. ఫలితంగా ఆయన రక్షణ శాఖ అధికారులతో చర్చించేప్పుడు అక్కడి సోఫాలో కూర్చుంటున్నారు. వాస్తవానికి రక్షణ మంత్రిత్వ శాఖ వ్యవహారాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయంలో కూర్చున్న మొట్ట మొదటి ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్‌ట.

కొత్త ప్రధాని ఢిల్లీలో వున్నప్పుడు రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఒక గంట గడుపుతారట. కాగా సోమవారంనాడు సైనికాధికారులతోను, మంగళవారం నౌకాదళాధికారులతోను, బుధవారం వైమానిక దళాధికారులతోను, గురువారం రక్షణ ఉత్పత్తి శాఖాధికారులతోను, శుక్రవారం రక్షణ పరిశోధన శాఖాధికారులతోను గడుపుతారట.

"లేదు మమ్మీ, నేను ప్రతిమను చేసుకుని తీరతాను. ఎవరో కొందరు రాక్షసుల ఘాతుకానికి బలయిపోయిన నా ప్రతిమ జీవచ్ఛవంలా బ్రతకనవసరం లేదు. ఆమెను భార్యగా స్వీకరించి అన్ని సుఖాలూ-సంతోషాలూ పొందేట్టు చేస్తాను. ప్రతిమ నా ప్రాణం మమ్మీ!" ప్రదీప్ కంఠం స్వచ్ఛంగా, దృఢంగా పలికింది.

"వద్దు ప్రదీప్, అది సాధ్యపడదు. నువ్విప్పుడు వల్లించే ఈ నీతులూ, ఆదర్శాలూ రేపు పెళ్లయ్యాక ఆవిరయిపోతాయి. ఈ పెళ్లి జరగడానికి వీల్లేదు. నా మాట విను ప్రతిమను మర్చిపో....." దాదాపుగా అరిచినట్టే ఉంది నా గొంతు.

"ఎంతగా మారిపోయావు మమ్మీ! చెయ్యని పాపానికి ప్రతిమను శిక్షించదల్చుకున్నావు. మా మేలు కోరికాదు! నీ కసలు ప్రతిమంటే ఇప్పుడు అందరిలాగానే అసహ్యం కదూ! నువ్వూ అందరి లాటి దానివే. ప్రతిమను సూటీ పోటీ మాటల్తో హింసిస్తున్న నాటి స్త్రీలలో ఒక దానివే! అందుకే అంటారు ఆడదానికి ఆడదే శత్రు.......!"

"నోర్ముయ్!...." ప్రదీప్ మాట పూర్తి చెయ్యకముందే వాడి చెంప ఛెళ్లు మనిపించాను. వాడు మారుమాట్లాడలేదు. నివ్వెరపోనూ లేదు! వాలకం చూస్తే తన నిర్ణయాన్ని ఏ మాత్రమూ మార్చుకునే వాడిలా అగుపించలేదు. ఆరుమారయినా తన పంతాన్నే నెగ్గించుకునే వాడిలా కనిపించాడు. అయితే వాడు తలొంచుకుని, చెంప తడుముకుంటూ నెమ్మదిగా అక్కణ్ణించి లేచి వెళ్లి పోయేటప్పుడు మాత్రం వాడి కళ్లల్లోంచి జారిపడ్డ కన్నీటి చుక్కలు నాకు స్పష్టంగా అగుపించాయి. నేనిక్కడే చాలా సేపు కూచుని ఉండిపోయాను. ప్రదీప్‌ను ఏనాడూ ఒక్క మాట కూడా అని యెరుగను. అలాటిది వాడి మీద చేయి చేసుకోవడం నాకే వింతగా అనిపించింది. వాడు వెళ్లిపోయాక చాలా సేపు అన్య మనస్కంగానే ఉండిపోయాను. ఏ పనీ చెయ్యలేకపోతున్నాను.

ప్రదీప్ తీసుకున్న నిర్ణయం సామాన్యులెవ్వరూ తీసుకోనిది. అలాటి నిర్ణయం తీసుకోడానికి ఎంతో సంస్కారం ఉండాలి. మీరెంతో ఉన్నతమైన వ్యక్తిత్వం ఉండాలి! కానీ..... నేనేమిటి ఇలా వాణ్ణి వ్యతిరేకిస్తున్నాను? సంఘానికి భయపడుతున్నానా? ఛఛ! మరి?

అలాగే కళ్లు మూసుకుని ఆలోచిస్తున్న నాకు గదిలో చీకట్లు అలుముకోవడం తెలీడం లేదు. లేచి లైటు వేసుకోవాలన్న ధ్యాస నాకు రావడం లేదు. ఆ చీకట్లోనే, ఎక్కడో జ్ఞాపకాల నల్లతెరల మరుగున పడిపోయిన కథొకటి నా కళ్లముందు కదలాడసాగింది-

ఆ రామాలయ ప్రాంగణంలో సుధ అనే అమ్మాయి కాబోయే భర్త రామూని అడుగుతూంది....

"రామూ, మన పెళ్లికి మనిద్దరి తల్లిదండ్రులూ ఇంతకు ముందు ఇష్టపడ్డారు కదా! ఇప్పుడు కూడా మా అమ్మా నాన్నా మన పెళ్లికి సుముఖంగానే ఉన్నారు. మరి, మీ అమ్మానాన్నా అలా అర్ధాంతరంగా మారిపోయి, ఈ పెళ్లి వద్దంటున్నారెందుకని?"

ఈ ప్రశ్న విన్నాక రామూ కాసేపు నీళ్లు నమిలాడు. ఒక్క మారు సుధకేసి చూసి ఆ తర్వాత చాలాసేపు నీళ్లు నమిలాడు.

"అదా.... అదీ..... అబ్బే.....ఏం లేదు" అన్నాడు ఎటో చూస్తూ.

"ఏం లేకపోవడం ఏమిటి? ఏదో ఉండే ఉంటుంది. మన మధ్య దాపరికం దేనికి? నాకు చెప్పకూడనిదా?" సుధ కళ్లల్లో అమాయకత్వం!

"ఒద్దు సుధా. చెపితే నువు బాధపడతావు. ఇంటికెళ్దాం పద" రామూ మాటల్లో చాకచక్యం!

"అదిగో చెప్పకుంటే నామీదొట్టే. ఇంకా ఆ రాములవారి మీద కూడా ఒట్టే."

"మరిచెప్పాక నువు బాధపడనని మాటియ్యి."

"సరే.... నేను బాధపడను. చెప్పు" అంది సుధ రాము చేతిలో చెయ్యేసి.

"మరే.... అప్పుడు నువు చాలా చిన్నదానివట. నీకు నాలుగయిదేళ్లకంటే ఎక్కువుండి ఉండవు. అంటే నీకు ఊహతెలియని వయసు. మీ కుటుంబానికి బాగా తెలిసిన తనెవరో... " సందిగ్ధంగా ఆపేశాడు రాము.

"చెప్పు రామూ... నాకు నిజం తెలియాలి." దృఢంగా అంది.

"వాడొక 'సైకో' అట! అది తెలీని మీ వాళ్లు వాడు సహజంగానే చిన్న పిల్లలంటే ఇష్టం ఉన్నవాడేమోననుకుని అప్పుడప్పుడు మీ యింటికొస్తూ పోతూ నిన్నాడిస్తూంటే ఏమీ అభ్యంతరపెట్టలేదట. అలాగే ఓ రోజు నిన్ను ఆడిస్తానని వాళ్లింటికి తీసుకెళ్లి నీ మీద

ప్రత్యూష

అత్యాచారానికి పాల్పడ్డాడట! నీ ప్రాణాలెలాగో మీ వాళ్లు కాపాడుకోగలిగారట. మొన్న నెవరో ఈ సంగతి కాస్తా మా వాళ్ల చెవిని వేసారు."

బి.ఏ. చదువుకున్న సుధకు ఈ విషయం మీద అంతకంటే వివరణ అవసరం లేకపోయింది. ఆ క్షణం నుంచే తన చుట్టూ ఉండే వారు ఇలా అర్ధాంతరంగా ఎందుకు మారిపోయారో బోధపడసాగింది.

"మరి..... నీక్కూడా నేనంటే అసహ్యం వేస్తూందా రామూ?" సుధకేడుపు రాలేదు. అలాగని నవ్వూ రాలేదు! ఈ విషయం విన్న తర్వాత ఆమె శరీరంలో ఏదో జుగుప్స చోటు చేసుకోసాగింది. ఎప్పుడో పసితనంలో తన పై జరిగిన అఘాయిత్యం. ఆ అఘాయిత్యం ఇప్పుడు రేపుతున్న అసహ్యం! ఆ అసహ్యం మనిషిలోని పశువుమీదో, సమాజం మీదో లేక తన మీద తనకేనో అంతుబట్టని స్థితి ఆమె మనసుది!

"అబ్బే, అదేం లేదు సుధా. నువంటే నాకెంత ప్రేమో నీకు తెలీదూ? అమ్మా నాన్నా ఇష్టపడటం లేదు. అంతే! అందుకనే నేన్నిన్ను చేసుకోకూడదని నిర్ణయించుకున్నాను." చావు కబురు చాలా చల్లగా చెప్పాడు రాము. ఆ మర్నాడు ఊరెళ్లిపోయాడు ఉద్యోగంలో చేరడానికి. ఆ తరవాత ఊళ్లోని జనానికి వాళ్ల పెళ్లి జరగటంలేదని తెలిసిపోయింది. ఆరాలు తీయడం, కారణాలు తెలుసుకోవడం, వాటికి చిలవలూ పలవలూ అల్లెయ్యడం, ఆ తరవాత గుసగుసలూ ప్రచారాలూ వెంటవెంటనే జరిగిపోయాయి. వీటన్నిటి ఫలితాన్ని అనుభవించింది సుధ ఒక్కర్తే. చివరికి అమ్మా నాన్నా కూడా సుధ తెలిసి తెలిసీ 'ఆ' ఘోరమైన తప్పు చేసినట్టు ఆమె ఎదురుపడగానే ఈసడించుకునే వారు. స్నేహితురాళ్లు క్రమంగా ఒక్కొక్కరే ఆమె జీవితంలోంచి తప్పుకున్నారు, 'అలాటి' అమ్మాయి స్నేహితులమని చెప్పుకుంటే తమకెక్కడ పెళ్లిళ్లు కాకుండా పోతాయోనని! అలా తన చుట్టూ ఉండే వారి వైఖరి సుధలో తానేదో తప్పు చేసిందన్న భావనను కలిగించింది. 'నీలో ఏ పాపం లేదు, ఒక నికృష్టుడు చేసిన ఘాతుకానికి అన్నెం పున్నెం ఎరుగని నువ్వు బాధపడనవసరం లేదు' అని ఒక్కరు కూడా, చివరికి కన్నతల్లి కూడా ఆమెతో అనలేదు. అలా కొన్నాళ్లు జీవచ్ఛవంలా బ్రతుకీడ్చింది సుధ.

ఓ రోజు ఓ పెళ్లికొడుక్కి సుధ తండ్రి ఇస్తానన్న కట్నం నచ్చింది. తరవాత సుధ నచ్చింది కానీ సుధ మోసుకు తిరిగే కళంకం నచ్చలేదు. అయితే కట్నాన్నీ, లాంఛనాల్నీ రెట్టింపు చేస్తే సు ధ మెళ్లో తాళి కట్టడానికి తనకేం అభ్యంతరం లేదన్నాడు. కేవలం వాటి కోసమే సుధను పెళ్లాడి పదిమంది దృష్టిలోనూ ఆదర్శ పురుషుడైపోయాడు సదరు పెళ్లికొడుకు. జీవితంలో పెళ్లే కాదనుకున్న సుధకు అది కాస్తా అయిందనిపించి చేతులు దులిపేసుకున్నారు ఆమె తల్లిదండ్రులు.

కళాధర్ పేరుకు తగ్గట్టుగానే 'కళాపోషణ' ముమ్మరంగా జరిపేవాడు. ప్రస్తుత సమాజంలో తాగుడు, జూదం, వ్యభిచారం గొప్ప కళలని అతని అమూల్యాభిప్రాయం. ఆ అభిప్రాయం తప్పు అని ఎవరేనా అంటే అతనొప్పుకునే వాడు కాదు. సుధ అన్నప్పుడు అసలొప్పుకోలేదు. అలా అన్నప్పుడల్లా ఆమె ఒళ్లు హూనమయ్యేది.

"నా తిరుగుళ్లకెదురు చెప్పకూడదనే నీలాటి చెడిపోయిందాన్ని కట్టుకున్నానే దరిద్రురాలా! నా ముందర పతివ్రత పోజులు పెట్టకు. నేన్నా యిష్టమొచ్చినట్టు బతుకుతాను. నచ్చకుంటే ఈ క్షణమే బయటికి నడు. ఇంతకంటే మంచి బతుకు నువ్వెలా బతుకుతావో చూస్తాను."

రోజూ రాత్రి తిట్లూ, తన్నులతో పాటు అతనిచ్చే ఉపన్యాసాల సారాంశం ఇది.

భూతదయ

ఒరేయ్...ఒరేయ్....
చంపకురా
అవి పావురాలు
విశ్వశాంతి చిహ్నాలు!
వద్దు....వద్దు...
వేటాడకురా
అవి లేళ్లు
జీవహింస మహాపాపం!
చాలు....చాలు...
హింసించకురా
అవి రామ చిలుకలు
అహింసే మానవధర్మం!
బాబ్బాబూ....
బాధించకురా
అవికోళ్లు
జీవకారుణ్యం పాపనాశనం!
అది కాద్సార్...

వాడు తమ పదవికి అడ్డొస్తున్నాడు!
అయితే
తీసెయ్ వాడితల!

\- భగ్వాన్

'పసివయసులో ఓ పశువుకంటే హీనుడికి బలైతే అది చెడిపోవడం ఎలా అవుతుంది? 'రోజా పశువులా తిరుగుళ్లు తిరిగే నువ్వు చెడిపోయిన వాడివి కాదా?' అని సుధ అడగలేదు. సుధే కాదు. ఆమె స్థానంలో ఉంటే ఏ స్త్రీ కూడా అలాటి ప్రశ్నలడగదు. అడిగితే ఆమె బతుకు బజారున పడుతుంది. అందుకే, ఎన్నిసార్లో నిలదీసి అడుగుదామను కున్న ప్రశ్నలన్నింటినీ దిగమింగుకుని మౌనంగా ఉండిపోయేది. ఆమెలో నిరాశ స్థానంలో ఏదో కసి, మరేదో ద్వేషం పెరిగిపోయాయి. 'తనెందుకు చావాలి? తనేం తప్పు చేసిం దని ఈ సమాజానికి భయపడాలి?' ఆమె తన మనసును నెమ్మదిగా పుస్తకాల పైకి మళ్లించింది. భర్త హేళనల మధ్యనే ప్రయి వేటుగా పరీక్షలకు కట్టి ఎమ్.ఏ. పాస యింది. ఆమెకు తోడుకోసం అన్నట్టు ఓ బాబు పుట్టేడు. సుధలో కొత్త ఆశలు చిగురించాయి!

బాబుతోడిదే లోకమయ్యింది సుధకు. కళాధర్ ఒక్కమారైనా ఆ పసికందును తాకిన పాపాన పోలేదు. సుధ కూడా భర్తపట్ల ఓ విధ మైన నిర్లిప్తత నలవర్చుకుంది. బాబు పెంప కంలో తన కష్టాలన్నింటినీ మరచిపోవడం అల వాటు చేసుకుంది. పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలన్నింటికీ అప్లై చేసింది. త్వరలోనే ఓ ప్రయివేట్ ఫర్మ్‌లో ఉద్యోగం వచ్చింది. అయితే కళాధర్ మాత్రం సుధ ఉద్యోగం చెయ్యడానికి ససేమిరా వీల్లేదన్నాడు. సుధలో మొండిధైర్యం చెలియలికట్టను దాటేసింది. తప్పేమిటని వాదించింది. తప్పు కాకుంటే తనతో తెగతెంపులు చేసుకోమన్నాడు. ఆ రాత్రంతా ఆలోచించింది సుధ. 'నీ కోసం నీ బాబుకోసం హాయిగా, స్వతంత్రంగా కొత్త జీవితాన్ని గడుపుదువుగానీ రా....!' అంటూ భవిష్యత్తు ఆమెను చేతులెత్తి పదేపదే ఆహ్వా నించింది. తెలతెలవారుతుండగా ఉద్యోగంలో చేరడానికి బాబుతో సహా విశాఖపట్నం వెళ్లిపో యింది సుధ. ఆమె వెనకాలే విడాకులకోసం లాయరు నోటీసు కూడా వెళ్లింది! నిర్వి కారంగా కళాధర్‌కు విడాకులిచ్చేసింది సుధ. 'పెళ్లి' అనేది ఆమె జీవితంలో ఓ పీడకలగా వచ్చినట్టే వచ్చి కరిగిపోయింది. అందుకామె బాధ పళ్లేదు. ఓ పెద్ద భారాన్ని దింపుకు న్నట్టు హాయిగా ఊపిరి పీల్చుకుంది.

విశాఖలో స్థిరపడ్డ కొన్నాళ్లకే రాము ఆమెకు తారసపడ్డాడు. సుధకు జరిగిన అన్యాయానికెంతో విచారాన్ని వెలిబుచ్చాడు. రామూని చూస్తుంటే తనకంటూ ఉండే ఒక్కగానొక్క అప్తుణ్ణే చూసినట్టనిపించింది. తన బాధలన్నీ అతనితో చెప్పుకున్నాక కొంత భారం తీరినట్టనిపించింది. బాబుని ఒళ్లో కూచో బెట్టుకుని చెప్పాడు రాము 'నాతో వచ్చెయ్యి సుధా, నేను చాలా సంపాదించాను. బాబు బాధ్యత కూడా నేనే తీసుకుంటాను. మనం సుఖంగా ఉండొచ్చు.....'

"అదేమిటి రామూ, నువ్వింకా పెళ్లి చేసుకోలేదా?" అంది సుధ ఆశ్చర్యంగా.

"పెళ్లి....... చేసుకున్నాననుకో! కానీ నిన్నిలా నీ ఖర్మకు వదిలెయ్యడానికి మనసొ ప్పడం లేదు. నా భార్యకు తెలియనివ్వను. చిన్న 'ఎడ్జస్ట్‌మెంట్' అంతే!" చిరునవ్వుతో చెప్పాడు. విభ్రాంతిగా చూసింది సుధ.

"ఏమిటీ....? నన్ను చేసుకోడానికి తల్లి దండ్రులకి భయపడి పారిపోయిన నువ్వు, నీ భార్యతో పాటు నన్నూ ఏలుకుంటావా? అదీ, నేను 'ఎడ్జస్ట్' అవ్వాలా నీ ఉంపుడు కత్తెగా? యూ రాస్కెల్.... కళాధర్ లాంటి వాళ్లను నేను పశువులుగా చీదరిం చుకున్నాను. కానీ నువ్వు.... మనిషి తోలు కప్పుకు తిరిగే పశువ్వు.... ఛీ.....!"

"అలా ఆవేశపడకు. కాస్త స్థిమితంగా ఆలోచించు. పెద్దయ్యాక బాబు నాన్నెవరని అడగడా? ఈ సంఘం బాబుకు తండ్రి ఎవరని అడగదా?" ఎదురు ప్రశ్న వేసాడు రాము.

"మిస్టర్ రామచంద్రమూర్తీ, అనవస రంగా నా మీద నీ సానుభూతిని వేస్ట్ చెయ్యకు. బాబు తండ్రి చచ్చాడనే అంద రితోనూ చెపుతున్నాను. వీడు నాకూ నా భర్తకూ ప్రేమ చిహ్నం కాదు. కేవలం నా భర్త కామానికి రూపం. వాడు నన్నర్థం చేసు కునే వయసుకెదిగాక నా కథ నేనే చెపుతాను. నేను చేసింది మంచో చెడో నిర్ణయించాల్సింది, ఆ అధికారం ఉందీ నా కొడుక్కే తప్ప మరె వరికీ కాదు. నీ ఔదార్యానికి థాంక్స్! దయ చేసి ఇక్కణ్ణుంచి వెళ్లిపో...." రానురాను సుధ కంఠం తీవ్రమయింది. రాము భుజాలెగరేసి వెళ్లిపోయాడు 'నీ ఖర్మ' అన్నట్టు.

"మమ్మీ అతనెవరు మమ్మీ? నువ్వెం దుకలా తిడుతు న్నావు?" సుధ ముఖాన్ని తన చిట్టి చేతుల్తో పట్టుకుని ప్రశ్నిస్తున్న చిన్నారి ప్రదీప్‌ను "ఏం లేదులే నాన్నా, నీకు బువ్వ పెడతాను పద....." అని మరిపిస్తూ ఎత్తుకుని లోనికి నడిచింది.

"అదేమిటి మమ్మీ చీకట్లో కూచు న్నావు?" అప్పుడే లోనికొచ్చిన ప్రదీప్ అన్నాడు స్విచ్ ఆన్ చేస్తూ. "ఆ..... నువ్వె ప్పుడొచ్చావు బాబూ...." కళ్లు నులుము కుంటూ చుట్టూ చూసాను. గతాన్ని నెమరువేస్తూ కూచున్న నాకు పరిసరాలను గూర్చిన ధ్యాస లేకపోయింది.

గదంతా చీకటిగా ఉంది. టైము పది దాటినట్టుంది.

"సారీ మమ్మీ, మనసు బాగోలేక నీకు చెప్పకుండానే సినిమాకెళ్లొచ్చాను." అన్నాడు తన గదిలోనికి నడుస్తూ. వంట చెయ్యలేదన్న సంగతి స్ఫురణకొచ్చి గబగబా వంటింటివేపు నడిచాను.

భోంచేసేటప్పుడు మేమిద్దరమూ ముభా వంగానే ఉన్నాము. మాట్లాడితే ఏ దొర్లకూ డని విషయాలు మా మధ్యన దొర్లుతాయో అని భయపడ్డట్టు, ఇద్దరమూ మౌనంగా భోం చేస్తున్నాము. ప్రదీప్ నిర్ణయాన్ని హర్షించలేక పోవడానికి నాకు తోచిన కారణం ఒక్కటే! ప్రతిమ కూడా నాలా, పెళ్లయ్యాక కూడా నరకాన్ని చూస్తుందేమోనని.... భగవాన్ నా మనసెందుకిలా ద్వైదీభావంతో కొట్టుకులాడు తోంది.....? ప్రదీప్ నా బిడ్డ.... వాణ్ణి

సుహాసినికి హిందీ అల్లర్జీ

సుహాసినికి శ్రీదేవి, జయప్రదల మాదిరి హిందీ చిత్రాల అవకాశం రావటం లేదు. అవకాశం రాకపోవటం కాదు సుహాసినికే ఆ చిత్రాల్లో నటించడం యిష్టం లేదుట.

ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఉత్తమ నటిగా జాతీయ అవార్డు కూడా బహూ కరింపబడిన సుహాసిని మహిళల సమస్య లపై మద్రాసు దూరదర్శన్ కోసం ఒక సీరియల్‌ను నిర్మిస్తున్నారట. హిందీ చిత్రాల్లో ఎందుకు నటించడం లేదన్న ప్రశ్నకు హిందీ చిత్రాలలో నటించే బదులు ఒక మళయాళ చిత్రంలో డబ్బు తీసుకోకుండా ఫ్రీగా నటించడం ఉత్తమం అంటోంది సుహాసిని. హిందీ చిత్రరంగానికి పోవాలని ఎంతో మంది ఉబలాట పడుతుండగా మరి సుహాసినికి ఆ చిత్ర రంగమంటే ఎందుకు అంత అయిష్టం?

నేననుమానిస్తున్నానా? నా బాబు నిజంగా సంస్కారవంతుడు కాడా....? అందరు మగ వాళ్లకి మల్లేనే వాడు కూడా ప్రతిమను హింసిస్తాడా......? ఛ.... నా తండ్రిని, ఈ ఒడిలో పాలిచ్చి పెంచాను..... వాడు నా కొడుకు.... ఎప్పటికీ నా కొడుకే..... అందరిలాటి వాడు కాదు. అయితే ఒక్క విషయం మాత్రం వాడితో చెప్పాలి..... నా గతాన్ని, నేను పడ్డ కష్టాల్ని.... గురించి... కానీ ఎలా? వాడితో నేనేమీ మాట్లాడలేకపోతున్నాను.

ఎలాగో భోజనం అయిందనిపించి లేచాము. రాత్రి చాలాసేపు నిద్రపట్టలేదు. అలా సీలింగ్ వైపు చూస్తూ ఎంతసేపు పడుకున్నానో నాకే తెలీదు. కళ్లు మంటలుగా ఉన్నాయి. లేచి మంచినీళ్లకోసమని డైనింగ్ రూమ్‌లోకొచ్చాను. ప్రదీప్ రూములో ఇంకా లైటు వెలుగుతూంది. టైము సుమారు మూడున్నరైంది.

"ఏం నాన్నా, ఇంకా పడుకోలేదా?" అన్నాను ఆశ్చర్యంగా కుర్చీలో కూచున్న ప్రదీప్‌ను చూసి.

"లేదు మమ్మీ, నిద్రరావటం లేదు." అన్నాడు చిరునవ్వుతో. మా మధ్య ఏ గొడవా జరగనట్టే మాట్లాడుతున్నాడు.

"బాబూ, నీతో ఓ విషయం చెప్పాలిరా. అది విన్నాక ప్రతిమ విషయంలో నీ యిష్ట ప్రకారమే చేద్దువుగాని," అన్నాను. మనసులో దైవాన్ని ప్రార్థిస్తున్నాను 'భగవాన్.... సృష్టిలో ఏ తల్లికీ ఈ దుస్థితి రానీయకు తండ్రీ.....'

"నువ్వేం చెప్పినా ప్రతిమ విషయంలో మాత్రం నా నిర్ణయం మారదు. మమ్మీ!" అన్నాడు నాకేసి చూసి అదే నిర్మలమైన చిరునవ్వుతో.

"ముందు నే చెప్పేది విను....." వద్దనుకున్నా అసహనం ధ్వనించింది నా గొంతులో.

"నా కంతా తెలుసు మమ్మీ! నువ్వు నీ కథ నాకు చెపుదామనుకుంటున్నావు. నాకు చెప్పనక్కర్లేదు. ముందే తెలుసు."

"ప్రదీప్..... ఏమిటి బాబూ నువ్వంటున్నది?" నా కంఠం వణికింది. దుర్భరమైన నా గతాన్ని నా బిడ్డకెవరు చెప్పారు. అది నా అంతట నేనే వాడికి చెపుదామనుకున్నాను... కానీ ఇప్పుడు.... వాడి ముందు నేనో దోషిలా ఇలా నిలబడాలా? వాడూ అందరి లాగానే నన్ను యీసడించుకుంటే.....?

"అవును మమ్మీ..... మీ కుటుంబాన్ని ఎరిగున్న ఒకళ్లిద్దరి ద్వారా నీ కథంతా విన్నాను. ... విన్నాక నాకనిపించింది...." వాడి గొంతు గద్గదమయ్యింది. తలెత్తి వాడి ముఖం చూడలేకపోతున్నాను. అలాగే నేల వైపు చూస్తూ వింటున్నాను.

"మా అమ్మ దేవత.... నిజంగా మా అమ్మ దేవత! అనిపించింది మమ్మీ...."

"బాబూ....." అని మాత్రం అనగలిగాను. చాలా యేళ్లుగా నాలో కరడు గట్టుకుపోయిన దుఃఖం ఒక్క సారిగా కట్టలుతెంచుకుని పెల్లుబికింది. అలాగే ముఖాన్ని చేతుల్తో కప్పుకుని వెక్కి వెక్కి యేడవసాగేను. ప్రదీప్ చప్పున లేచి వచ్చి నా ముఖాన్ని రెండు చేతుల మధ్యనా పదిలంగా పట్టుకుని చెప్పాడు....

"మమ్మీ నీ కథ విన్న రోజున నేనూ ఇలాగే యేడ్చాను మమ్మీ. ప్రతిమను పెళ్లాడి ఆమెకో కొత్త జీవితాన్ని అందించాలన్న కోరిక..... ఆ తర్వాత నాలో మరింత బలపడింది. నీ మీద నాకుండే ప్రేమా-గౌరవమూ మరింత పెరిగాయే గానీ తరగ లేదు మమ్మీ, యూ ఆర్ గ్రేట్. ఐ లవ్ యూ మమ్మీ....!" నా తలకు తన ముఖాన్ని ఆనించి పసిపిల్లాడిలా రోదించసాగేడు ప్రదీప్. అలా దుఃఖించిన చాలా సేపటికి మా యిద్దరి మనసులూ తేలిక పడ్డట్టయ్యాయి. ముందుగా నేనే తేరుకున్నాను.

"నీ నిర్ణయం నాకెంతో నచ్చింది బాబూ. నా బంగారు తండ్రి అందరిలాంటి వాడు కాదని నాకు తెలుసు. కానీ..... ఎన్నెన్నో ఎదురు దెబ్బలు తిన్న బ్రతుకు నాది. నాలా మరో ఆడది జీవచ్ఛవమైపోకూడదని కాస్త సంకోచించాను. నీ యిష్ట ప్రకారమే ప్రతిమ మనింటి కోడలవుతుంది." అన్నాను వాడి నుదుటి మీద ముద్దుపెట్టుకుని.

"థాంక్స్ మమ్మీ" నా బిడ్డ ముఖంలోని నిర్మలతను, సంతృప్తిని చూస్తూంటే నాకెంతో ఆనందంగా ఉంది. 'వాడు నా కొడుకు, నా రక్తంలో రక్తం..... నా ప్రాణంలో ప్రాణం... తల్లిగా నా జన్మ ధన్యమయ్యింది.' అనుకున్నాను తృప్తిగా.... జీవితంలో మొదటిసారిగా ప్రత్యూషను చూస్తున్న అనుభూతి కలుగుతూంది నా ప్రదీప్‌ను చూస్తూంటే........

○

సోవియట్ యూనియన్‌లో లక్షాధికారులు పదివేలు!

సోవియట్ దేశంలో బాగా ఆర్జించేవారి సంఖ్య నానాటికి పెరుగుతోంది. అయితే నవ ధనికులలో చీకటి బజారు శిఖామణులే ఎక్కువమంది ఉన్నారు. అధికార యుతంగా మిలియనీర్లయినవారి సంఖ్య గత సంవత్సరం 300 కు చేరుకున్నదని సోవియట్ ప్రణాళికా సంఘం ప్రతినిధి తెల్పారు. మిలియనీర్లుగా అధికార యుతంగా గుర్తించబడినవారు 300 కాగా, అజ్ఞాతంగా దాదాపు 10 వేల మంది మిలియనీర్లు ఉన్నారని, మరో 15,000 మంది 1990లో యీ స్థాయికి చేరుకున్నారని తెలుస్తున్నది చీకటి బజారు ఆర్థిక వ్యవస్థలో సోవియట్ యూనియన్‌లో దాదాపు 3 కోట్లమంది భాగస్వాములుగా ఉన్నారు వీరి ఉత్పత్తుల మొత్తం విలువ 10,000 కోట్ల రూబుళ్ళుగా ఉంటుందని భావిస్తున్నారు సోవియట్ మిలియనీర్ల ఆదాయంలో ఎక్కువ భాగం బంగారం, నాణాలు, విగ్రహాలు, రియల్ ఎస్టేట్ గృహ విభాగాలవంటి నిశ్చల నిధుల రూపంలో ఉంటున్నది ఈ నిధులలో పెద్దభాగం సహకార సంఘాల అధికృత పెట్టుబడిగా మారుతున్నది

సోవియట్ 'అజ్ఞాత' మిలియనీర్లను కేవలం పాలనా పద్ధతుల ద్వారానే పరాజితులను చేయడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు వీరి ఆర్థిక మూలాలను కదల్చాలంటే సోవియట్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు అనేక గట్టి చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా సాధారణ 'న్యాయబద్ధ వాణిజ్యాభివృద్ధికి తోడ్పడాల్సి ఉంటుందని ఆర్థికవేత్తలు అభిప్రాయ పడుతున్నారు ఇటీవల సోవియట్ ప్రజాప్రతినిధుల కాంగ్రెస్ సమావేశం ఆమోదించిన రిష్కోవ్ ప్రతిపాదిత ఆర్థిక కార్యక్రమం అమలుద్వారా యిది సాధ్యపడుతుందని భావించవచ్చు.